జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :82 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 12 డిసెంబర్ 2025






## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో

## సమగ్ర నీటి నిర్వహణ



రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు


అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం

గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి

2లో..

44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి





# కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం

మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య

2లో..

అమరావతి: ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు

మిగతా 2లో



## ఇండిగో బంపర్ ఆఫర్

2లో



## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

2లో



## రంగుమారిన పత్తిని వెంటనే కొనండి

2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

2లో

# కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ

మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం



**న్యూఢిల్లీ:** 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు
వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.



2లో..

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



2లో..

## హెచ్-1 వీసా ఇంటర్వ్యూల వాయిదాతో గందరగోళం



2లో..

## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్



ముగిసిన తొలివిడత పంచాయతీ

# పోలింగ్

భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం

2లో..

# జిల్లాలో తాగునీటి అవసరాల కోసం టి.బి.డ్యాం నుండి ఏప్రిల్ లో 30 రోజులు నీరు వదలాలి

**జనవరి 10 లోగా ఎంఐ ట్యాంకులు , ఎస్ఎస్ ట్యాంకులు నిండాలి**

**కర్నూలు , డిసెంబర్ 11**

:జిల్లాలో తాగునీటి అవసరాల కోసం టి.బి.డ్యాం నుండి ఏప్రిల్ లో 15 రోజులు కాకుండా 30 రోజులు నీరు వదలాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి టీబీ డ్యాం ఎస్ ఈ ని కోరారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదల, వినియోగం తదితర అంశాలపై టీబీ డ్యాం ఎస్ ఈ, ఇరిగేషన్ , ఆర్డబ్ల్యూఎస్ ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ లు తదితర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదలపై అధికారులతో చర్చించారు..జనవరి 10 వ తేదీ వరకు తాగునీటికి,పంటలకు వదలడం జరుగుతుందని, తదుపరి ఏప్రిల్ లో తాగునీటి అవసరాలకు 15 రోజులు వదిలేందుకు బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ ఈ నారాయణ నాయక్ కలెక్టర్ కు వివరించారు. ఏప్రిల్ లో 15 రోజులే వదిలితే తాగునీటికి ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, తుంగభద్ర డ్యామ్ నుండి ఎమ్మిగనూరు దగ్గర ఉన్న గుడేకల్లు చేరుకోవటానికి 15 రోజులు పడుతుందని, అందువల్ల 30 రోజులు నీటిని వదలాలని, ఈ అంశంపై స్పెషల్ సి.ఎస్ గారితో మాట్లాడి 30 రోజులు నీరు వదలాలని కోరతామని కలెక్టర్ తెలిపారు..టీబీ బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి 30 రోజులు నీటిని విడుదల చేసేలా నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఎస్ ఈ కి తెలియచేశారు..ఈ అంశంపై ఇరిగేషన్ ఎస్ ఈ కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ఆలస్యమైన పక్షంలో, అవసరాన్ని బట్టి జూలై నెలలో కూడా మరొకసారి నీరు వదిలేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీబీ డ్యాం ఎస్ ఈ కి సూచించారు.జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను జనవరి 10 లోపు తుంగభద్ర నది నీటితో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో వదిలే నీటిని తాగు నీటికి మాత్రమే వాడుకోవాలని, రైతులు రెండవ పంట వరి కి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కర్నూలు కార్పొరేషన్ లో నీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటిని వదిలే లైన్ మెన్లు, ఫిట్టర్ల తో సమావేశం నిర్వహించి, ఎక్కడా పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలని, నిర్ణీత సమయానికి మాత్రమే నీటిని వదిలి, నీటిని పొదుపుగా వాడే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సుంకేసుల నుండి కర్నూలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు పైప్ లైన్ పనులను మార్చి లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని ఎస్ఎస్ ట్యాంకు మరమ్మతులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , తుంగభద్ర బోర్డు ఎస్ ఈ నారాయణ నాయక్ , కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి , డిపిఓ భాస్కర్ , మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్లు , ఆదోని , గూడూరు , ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13వ తేదీ న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి**

**కర్నూలు, డిసెంబర్ 11:**

డిసెంబర్ 13వ తేదీ (శనివారం)న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం సాయంత్రం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయ సేవా సదన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 13 వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం ఉమ్మడి జిల్లాలో మొత్తం 27 బెంచ్‌లు ఏర్పాటు చేయగా, అందులో కర్నూలు నగరంలో 7 బెంచ్‌లు, మిగిలిన 20 బెంచ్‌లు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ కోర్టుల్లో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఈ ఏడాదిలో నాల్గవ సారి జాతీయ లోక్ అదాలత్ ని నిర్వహించడం జరుగుతోందని,ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో మొత్తం 31వేల పెండింగ్ కేసులు ఉండగా, ఈ లోక్ అదాలత్ ద్వారా 10 వేల కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో, సులభంగా, స్నేహపూర్వకంగా, శాశ్వత పరిష్కారం అందించడం అని, ఈ కేసులకు సంబంధించి పై కోర్టులకు అప్పీలు చేసే అవసరం ఉండదు అని వివరించారు... ఇరు వర్గాల మధ్య పరస్పర అంగీకారంతో ఉత్తమమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అలాగే కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే , కక్షిదారులకు తిరిగి చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించేందుకు లోక్ అదాలత్ అత్యంత ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ట్రాఫిక్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సంబంధిత కేసులు, విద్యుత్ బిల్లులు, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వంటి అనేక రకాల కేసులు ఈ కార్యక్రమంలో త్వరితంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుత అవకాశం అని దీన్ని తప్పక వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పిలుపునిచ్చారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు

కర్నూలు, డిసెంబర్ 11: పెన్షన్ల పంపిణీ, చెత్త సేకరణ తదితర అంశాలపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను హెచ్చరించారు. చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించని కౌతాళం మండలం కుంబలనూరు పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు.కుంబలనూరు గ్రామంలో 90 శాతం మంది చెత్త సేకరించడం లేదని ఫిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ చేయకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాజిటివ్ పర్సెప్షన్ అంశంపై జడ్పీ సీఈవో, డిఆర్డిఏ పిడి, డిపివో తదితరులతో సమీక్షించారు.పెన్షన్ల పంపిణీ, చెత్త సేకరణ అంశంపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. కోసిగి, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, దేవనకొండ, కౌతాళం మండలాల్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్ లు పంపిణి చేయడం లేదని, పెన్షన్ పంపిణీ లో డబ్బులు తీసుకుంటూ ఉన్నారని, మర్యాదగా మాట్లాడడం లేదని ఫిర్యాదులు వచ్చాయని, సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జడ్పీ సీఈవో, డి ఆర్ డి ఏ పిడి ని ఆదేశించారు.రెవెన్యూ కు సంబంధించి ఫిర్యాదు లు వచ్చిన ఇద్దరు వీఆర్వోలు, ఏడు మంది విలేజ్ సర్వేయర్లపై కూడా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని పంచాయతీ సెక్రెటరీలను, పెన్షన్ పంపిణీ చేసే అధికారులను హెచ్చరించాలని కలెక్టర్ జిల్లా అధికారుల ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్ , డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 79.57

**మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**

డిసెంబర్ 11: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 79.57 శాతం నమోదు అయింది చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.....వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం నమోదు అయింది.కోనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది. చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68శాతం నమోదు అయింది.వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది.రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 71.98 శాతం నమోదు అయిందని అధికారులు తెలిపారు

# ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన శ్రీ





కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు గురువారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను ఛేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు.పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమ%శీ% గురించి, వారి సమస్యలను ఆరా తీశారు. సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లా ఎస్పీ గారితో పాటు ఆదోని డిఎస్పీ హేమలత, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, ఆదోని ఒకటవ పట్టణ సిఐ శ్రీరామ్ , ఎస్సై సమీర్ బాషా , పోలీసు సిబ్బంది ఉన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం – కర్నూలు

# తొలివిడతలో కాంగ్రెస్ హవా



**90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు**

హైదరాబాద్,డిసెంబర్11(ఆర్ఎన్ఎ): స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు.90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది.

మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు.

గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామాంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

ఉదయం న్యూస్

# ప్రశాంత వాతావరణంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి : జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 11: సిరిసిల్ల జిల్లా లో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల భద్రత పరమైన పలు సూచనలు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ చేశారు ఎస్పీ మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని ఎస్పీ తెలిపారు

# యుటిఎఫ్ కడప మండల కమిటీ ఎన్నిక

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





యుటిఎఫ్ కడప మండల కమిటీ గురువారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఏకగ్రీవంగా ఎన్నికైనది. సమావేశానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులు ఎన్.శివశంకర్ బాబు, అధ్యక్షులు వై.వెంకట రమణమ్మ, సహాధ్యక్షులు)అనుపూర్ మహబూబ్ బాషా, ఎం.సి.సరోజ ప్రధాన కార్యదర్శి ఎ.చెన్నయ్య ట్రెజరర్ గా ఎస్.మొహమ్మద్ అశ్వాక్ అహమ్మద్, మండల కార్యదర్శులుగా ఎస్.ముజుబూర్ రహిమాన్, ఎం.నాగరాజు, వి.రమణమ్మ, ప్రసూన, వి.లక్ష్మి నారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా వి.గోపాల్ రెడ్డి, ఆర్.మాబున్ని, కె.విజయకుమారి, లక్ష్మణరావుఎం.సి.నాగన్న ఎం.సూర్య ప్రకాష్ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.మధు సుధన్ లు ఎన్నికయ్యారు.

# విజయవాడ కనకదుర్గమ్మ కు బయలుదేరిన భవానీలు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన 15 మంది భవానిలు 41 రోజులు భవాని దీక్షలో ఉండి గురువారం నాడు స్థానిక ఎస్సీ కాలనీలో గల రామాలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడులు కట్టుకొని నెత్తిన పెట్టుకొని విజయవాడ కనకదుర్గమ్మకు బయలుదేరి వెళ్లారు. గ్రామం నుండి 15 మంది భవానీలు భవాని నామస్మరణతో దర్శనానికి బయలుదేరి వెళ్లారు. వీరిని గ్రామస్తులు భక్తులు బంధుమిత్రులు భవాని నామస్మరణతో సాధారణంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిన్నారులు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు మండల ఇన్చార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వలి ఆధ్వర్యంలో బోకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ , ప్రజలు సమస్యలు , రైతులకు మరియు విద్యార్థులకు పలు రకాల సేవలు త్వరితగతిన అందించాలని కోరారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, నందవరం మండల అధ్యక్షుడు నరసప్ప, రఫిక్, అనంత కుమార్, విష్ణు, బహుజన నాయకులు గడ్డం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన నంద్యాలలో ఎం.ఎస్.ఎం.ఈ ఆధ్వర్యంలో ఒకరోజు సదస్సు

**నంద్యాల, డిసెంబర్ 11:-**






నంద్యాల ఇండస్ట్రీస్ ఆఫీస్‌లో ఎం.ఎస్.ఎం.ఈ (%MSME%) వారి ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజనపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రోగ్రాం యొక్క ప్రయోజనాలను మరింతగా వివరించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన శిక్షణను పూర్తిచేసుకున్న అనేక మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వీరయ్య గారు, పీఎం విశ్వకర్మ యోజన యొక్క ముఖ్య లక్ష్యాలు, లభ్యమయ్యే ప్రయోజనాలు, శిక్షణ పొందిన వారికి అందించే కిట్లు మరియు రుణ సౌకర్యాల గురించి వివరించారు.

శ్రీ వీరయ్య గారు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన కింద కళాకారులు, పరంపర ఇతర వృత్తులలో నిపుణులు, టెక్నికల్ నైపుణ్యం కలిగిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ, టూల్ కిట్ మరియు తక్కువ వడ్డీ రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలి" అని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నిపుణులు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా శిక్షణ అనంతరం లభించే రుణ సౌకర్యాల వినియోగం, మార్కెట్ అవకాశాలు, వ్యాపార విస్తరణ, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు.

ఈ సదస్సులో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ మహబూబ్ బాషా గారు, సి.ఎం.ఎం. శ్రీ భాస్కర్ రెడ్డి గారు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శ్రీ ఎం.ఎన్.వి. రాజు గారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు, సక్సెస్ఫుల్ పారిశ్రామికవేత్త శ్రీ హరినాథ్ గారు తదితరులు పాల్గొన్నారు.అభ్యర్థులను ఉత్సాహపరిచేలా, వారి ప్రతిభను గుర్తించేలా ఈ అవగాహన సదస్సు ఉపయోగపడిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# స్థానిక చిన్న పత్రిక ఎడిటర్లకు శుభవార్త ... ..



## జర్నలిస్ట్ మిత్రులారా...

మనం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఒడిదుడుకులకు లోనై పత్రికలను నిరంతరం వెలువరిస్తూ ఎన్నో కష్టాలు పడుతున్నప్పటికీ స్థానికంగా అన్ని జిల్లాల్లో ఉన్న సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఎం ప్యానల్ మెంట్ లేని చిన్న పత్రికలను ఉమ్మడి జిల్లాల్లో ఏదో ఒక జిల్లాలో అక్రిడేషన్స్ తీసుకోవాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. దీంతో మీడియం అండ్ స్మాల్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్ నాయకులు నేడు సెక్రటేరియట్ 1 బ్లాక్ లో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ %ఖ.నా% విశ్వనాధన్ గారిని కలిసి మన పరిస్థితులను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. చిన్న పత్రికలకు ఉమ్మడి జిల్లాల్లో అక్రిడేషన్స్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. అర్.ఎన్.ఐ.కలిగి ఉన్న జిల్లా కాక కొత్త జిల్లాలో కూడాఅక్రిడే షన్ తీసుకునే అవకాశం కల్పించిన సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాం .అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రటరీ గురుకాంతాచారి డైరెక్టర్ ను కలిసి జర్నలిస్ట్ ల సమస్యలపై చర్చించడం జరిగింది.




# రెండవ రోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

**ఆదోని జిల్లా చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటాం**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి యువసేన విద్యార్థి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, రాజీవ్ రెడ్డి యువసేన నాయకులు బాబూలాల్, చాంద్ బాషా, ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్, రఘు, కృష్ణ, కాజా, ఆఫ్రిద్ లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు ప్రజాసంఘాల నాయకులు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీర్ మూమెంట్ ఫర్ యూత్ నాయకులు ఇస్మాయిల్ , చాంద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, %జూ× మీ% నాయకులు సత్యన్నా , మాల మహానాడు నరసన్న మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు

తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ,ఈకార్యక్రమంలో,ఇమ్రాన్ ,ప్రకాష్ రెడ్డి , చికెన్ రాజా హుసేని ,సూర్యప్రకాశ్ రెడ్డి, నాగలదిన్నె మహమ్మద్, నూర్ భాషా గువ్వల దొడ్డి గిడ్డయ్య, రామకృష్ణ యాదవ్ ,భరత్ రెడ్డి ,బోయ శ్రీను, డిజి ఫణీంద్ర, రాము, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# జీపీ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**చందుర్తి, వేములవాడ అర్బన్ మండలాల్లో సందర్శన**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 11: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పలు పోలింగ్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. చందుర్తి ప్రాథమిక పాఠశాల, వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు ఈ సందర్భంగా ఓటింగ్ సరళిని పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రం ఆవరణలో పరిశీలించారు.పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# " జిల్లా జడ్జి జిల్లా జైలు మరియు మహిళా జైలు ఆకస్మిక తనిఖీ "

**న్యాయ విభాగము:**

11-12-2025 వ తేదిన జిల్లా ప్రధాన న్యాయ మూర్తి / జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కబర్థి మరియు బి. లీలా వెంకట శేషాద్రి , కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, కర్నూల్ గారు పురుషుల జిల్లా కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు నందు ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ మరియు క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ %ు%క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలు వారి కున్న హక్కుల ను తెలుసు కోవాలని తెలిపారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళ వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం, ఖైదీలు పాల్గొన్నారు.

# రెండవ రోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

**ఆదోని జిల్లా చేయకపోతే మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటాం**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

. ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి యువసేన విద్యార్థి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, రాజీవ్ రెడ్డి యువసేన నాయకులు బాబూలాల్, చాంద్ బాషా, ఆదోని జిల్లా సాధన విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు ఉదయ్, రఘు, కృష్ణ, కాజా, ఆఫ్రిద్ లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు ప్రజాసంఘాల నాయకులు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీర్ మూమెంట్ ఫర్ యూత్ నాయకులు ఇస్మాయిల్ , చాంద్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, %జూ× మీ% నాయకులు సత్యన్నా , మాల మహానాడు నరసన్న మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ,ఈకార్యక్రమంలో,ఇమ్రాన్ ,ప్రకాష్ రెడ్డి , చికెన్ రాజా హుసేని ,సూర్యప్రకాశ్ రెడ్డి, నాగలదిన్నె మహమ్మద్, నూర్ భాషా గువ్వల దొడ్డి గిడ్డయ్య, రామకృష్ణ యాదవ్ ,భరత్ రెడ్డి ,బోయ శ్రీను, డిజి ఫణీంద్ర, రాము, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు కలెక్టర్ సీఎం ఇచ్చిన ర్యాంకు ఎంతంటే..!



పల్నాడు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన కృతికా శుక్లా అతి తక్కువ కాలంలోనే మంచిపేరు సంపాదించారు. వివిధ శాఖల ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ఆమె 110 ఫైల్స్ స్వీకరించారు. అందులో 73 క్లియర్ చేశారు. సగటున ఒక్కో ఫైల్ క్లియర్ చేయడానికి ఒక రోజు 3గంటల సమయం తీసుకున్నారు. దీంతో ఫైల్స్ క్లియరెన్స్ కలెక్టర్ కి సీఎం చంద్రబాబు 5వ ర్యాంకు ఇచ్చారు.

# పట్టణ తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు మండల ఇన్చార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వలి ఆధ్వర్యంలో బోకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ , ప్రజలు సమస్యలు , రైతులకు మరియు విద్యార్థులకు పలు రకాల సేవలు త్వరితగతిన అందించాలని కోరారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, నందవరం మండల అధ్యక్షుడు నరసప్ప, రఫిక్, అనంత కుమార్, విష్ణు, బహుజన నాయకులు గడ్డం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పరామర్శ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజక వర్గం బి కోడూరు మండలం మునెల్లి పంచాయతీ రాజుపాలెం కి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం కడపలోని శ్రీకర హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్యం గురించి డాక్టర్లతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారు వెంట బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య,ఉప్పత్తి శంకర్ రెడ్డి ఉప్పత్తి సుబ్బారెడ్డి,మలి రెడ్డి నవీన్ రెడ్డి, గీతాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్సిపి పార్టీలో నుండి టీడీపీ లో చేరిన బద్వేలు మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావుకె.వి సుబ్బారావుకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బద్వేలు టిడిపి ఇన్చార్జి లతేష్ రెడ్డి కె.వి సుబ్బారావు తో పాటు 30 కుటుంబాలు టిడిపిలోకి చేరికలిపలువురికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి నాయకులు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**వేములవాడ అర్బన్/ రూరల్, డిసెంబర్ - 11**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పలు పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం సందర్శించారు. వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక, అనుపురం, ఆరెపల్లి, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, నూకలమర్రి, చెక్కపల్లి, ఎదురుగట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచూరు పరామర్శ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ మున్సిపాలిటీ 19 వ వార్డు కి చెందిన ఆదూరి సాంబశివరెడ్డి తల్లి చిన్నక్క నిన్న ఉదయం ఇంట్లో జారిపడి కాలు విరిగి ప్రస్తుతం కడపలోని శ్రీ మోహన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్యం గురించి డాక్టర్లతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారు వెంట బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య,ఉప్పత్తి శంకర్ రెడ్డి ఉప్పత్తి సుబ్బారెడ్డి,మలి రెడ్డి నవీన్ రెడ్డి, గీతాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండలకేంద్రంలోని ఏఎంసి గోదాం లో గల ఈవిఎం గోదాం ను

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు**




**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

రెవెన్యూ

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం ను తెరిచారు. గోదాం లోనీ కాలం చెల్లిన 5 బ్యాలెట్ యూనిట్లు, 6 కంట్రోల్ యూనిట్స్ లను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం డోర్ సీల్ వేసారు. విసిట్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ మొత్తం ప్రక్రియను వీడియో గ్రాఫీ చేయడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట ఏ ఓ రాజ్ కుమార్, తహసిల్దార్ మల్లికార్జున్, పోలీస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాతు వ్యక్తి మృతి.

**హొళగుంద, ఉదయం న్యూస్**



:ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాలోకెళ్తే స్థానిక బస్టాండ్ పక్కన బీసీ కాలనికి వెళ్లే మచ్చవలి కిరణ షాపు ముందు కొరిచేవంక బ్రిడ్జి చిన్నగా ఉండడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న రొడ్డె సిద్ధప్ప(40) అదుపుతప్పి ద్విచక్ర వాహనంతో వంకలో పడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య,ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. రొడ్డే సిద్ధప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతి చెందిన రొడ్డె సిద్ధప్ప అమాలి పని చేసేవాడు .రాష్ట్ర ప్రభుత్వం మృతుడి కుటుంబాని ఆదుకోవాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

రామడుగు మండలం వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం బద్దిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు.

ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, పూర్తిగా నిషేధంనిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్పీవనపర్తి, డిసెంబర్ 11: ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఐపీఎస్, స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల తొలి దశలో ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, ఊరేగింపులు, డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. %MCC% అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించం. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని ఆమె అన్నారు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు షాక్!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు భారీ ఎదురు దెబ్బ తగిలింది. దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటుండగా, అత్యున్నత న్యాయస్థానం సంచలన నిర్ణయంతో ప్రభాకర్ రావుకు లొంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సిట్ ఎదుట రేపే సరెండర్: ఫిజికల్ టార్చర్ చేయొద్దని ప్రత్యేక ఆదేశాలు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎస్పై టి, అధికారుల ఎదుట బేషరతుగా లొంగిపోవాలి. ఈ ఆదేశాలు కేసు దిశనే మార్చేలా ఉన్నాయని న్యాయ వర్గాలు భావిస్తున్నాయి.

అయితే, లొంగిపోయే ప్రక్రియలో లేదా తదుపరి దర్యాప్తులో ప్రభాకర్ రావుపై ఎటువంటి శారీరక హింస, ఫిజికల్ టార్చర్ చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టమైన సూచనలు జారీ చేసింది. దర్యాప్తు బృందం పూర్తిగా చట్టబద్ధంగా, మానవహక్కులకు విరుద్ధంగా కాకుండా వ్యవహరించాలని కోర్టు ఆదేశించింది.

కేసులో కీలక మలుపు:

ఫోన్ ట్యాపింగ్ కేసు ఏకకాలంలో రాజకీయ, చట్టపరంగా ప్రాధాన్యం సంతరించుకున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు పరిశీలనీయంగా మారాయి. ప్రభాకర్ రావు సరెండర్ తర్వాత దర్యాప్తు వేగం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేసు మొత్తానికి ఇది ఒక టర్నింగ్ పాయింట్ గా నిలిచే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ఈనెల 31 లోగా జాయింట్ ఎల్పిఎం దరఖాస్తు చేసుకోవాలి

**రాయచోటి, డిసెంబర్ 11:(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో సొంత భూమి కలిగిన భూ యజమానులందరూ జాయింట్ ఎల్ పి ఎం విభజన కొరకు దరఖాస్తులను ఈ నెల 31 లోపు తప్పనిసరిగా సంబంధిత సచివాలయాలు లేదా మీసేవ కేంద్రాలలో సమర్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అవకాశం వల్ల డిసెంబర్ 31 వరకు దరఖాస్తు రుసుం కేవలం రూ.50 మాత్రమే ఉంటుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ 31 తర్వాత ఈ రుసుం రూ.550 కి పెరుగుతుందన్నారు. అందువల్ల ఈ సదవకాశాన్ని వినియోగించుకుని, జాయింట్ ఎల్పిఎం విభజన చేయించుకోని భూ యజమానులు వెంటనే తమ సచివాలయాలు / మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.భూ రికార్డులు సక్రమంగా ఉండడం భవిష్యత్తులో భూ సంబంధిత అన్ని సేవలు పొందటానికి అత్యంత అవసరమని అందువల్ల భూయజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు.రామాపురం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పి జి ఆర్ ఎస్ రి సర్వే తదితర అంశాలపై సమీక్షించి కార్యాలయం సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## రైల్వే కూలీలకు సామాజిక భద్రత ఇవ్వండి

**రైల్వే కూలీల సమస్యలు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

భారతదేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేసే కూలీల సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పోర్టర్ల జీవనోపాధిని కాపాడాలని, దేశంలోని అన్ని రైల్వే స్టేషన్లలలో పోర్టర్ జీవనోపాధి (కూలీలు )అని కూడా పిలుస్తారని, ఈ రైల్వే కూలీలు దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్నారని అన్నారు. బ్యాటరీతో నడిచే వాహనాలు, బస్సు సేవలను కూడా అవుట్ సోర్స్ చేస్తున్నామని దీంతో రైల్వే కూలీల(పోర్టర్) ఆదాయం పడిపోయిందని, కూలీల ఆదాయం కూడా తగ్గడంతో రైల్వే కూలీల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. రైల్వే బోర్డు 2008లో ఇలాంటి సంక్షోభాన్ని పరిష్కరించిందని, ఇక్కడ ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించారని, ఈ పోర్టర్లను రైల్వేలలో ఉంచారు. కాబట్టి నేను అభ్యర్థిస్తున్నాను. రైల్వే కూలీలకు రక్షణ, క్రమబద్ధీకరణ చేయాలని, ఆధునీకరణ యుగంలో బలహీనమైన శ్రామిక శక్తికి సామాజిక భద్రతను అందించడానికి ఒక సమగ్ర పథకాన్ని ప్రవేశపెట్టాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను కోరారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ - పెన్నం సుధాకర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డలో ఎస్సీ ఎస్టీ మైనార్టీల నిరుద్యోగ యువతకు 18 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల వయస్సు గల వారు ప్రస్తుతము వెలుబడిన 25 వేల 487 ఉద్యోగాలకు (సెంట్రల్ గవర్నమెంట్ ) స్టాఫ్ సెలక్షన్ కమిషన్ఉద్యోగాలకు శిక్షణ నిమిత్తం ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ గారు నాదెండ్ల కరుణాకర్ విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ గ్రామీణ ప్రాంతాలలో 10 వ తరగతి ఇంటర్ చదువులు పూర్తిచేసుకుని 18 సంవత్సరాల నిండిన 23 సంవత్సరాల లోపు యువతి యువకులకు ఉచితముగా శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ఎస్వీఎన్ హరి ప్రసాద్, కోచ్ డిపి సుబ్బారాయుడు వారి ఇరువురు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగం సాధించే విధంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పెన్నం సుధాకర్ గారు అన్నారు

ఆర్ ఆర్ అకాడమీ కోచ్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల ఒకటవ తేదీ నుండి డిసెంబర్ 31 తేదీ వరకు గడువు ఉంది అని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకునేవారు ఆర్ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బరాయుడు,, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, నాదెండ్ల కరుణాకర్ గుర్రం సామిల్ నోదెల రమేష్ బండి విజయ్ కుమార్ పల్లోలి ఓబులేష్ ,,మాలల సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరము శ్రమించే పెన్నం సుధాకర్ గారి వర్గంను సంప్రదించవచ్చునని వారు అన్నారు

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు



లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

హైదరాబాద్: 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్



వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను

కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు



హైదరాబాద్::నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్



హైదరాబాద్:: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యం తోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

**ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు**
**తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య**

హైదరాబాద్: సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమి డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య




రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్దిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళు ్లగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ

ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క –సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్దంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

**ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్**

**విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన**



అమరావతి: మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరి?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై ద ృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

**ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు**



అమరావతి: శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీక ృష? వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

**పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన**

హైదరాబాద్: నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మ ృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురైటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# గుదిబండగా మారిన వీసాల జారీ



ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్–1 (అకాడమిక్) (ఎఫ్–1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్–1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్–19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం..

మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023–24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్–1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

**ఓటమి భయంతో ఘాతుకం సంగారెడ్డి జిల్లాలో ఘటన**

హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మ ృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..

న్యూఢిల్లీ: వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.



న్యూఢిల్లీ: రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ: సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర?యం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం

# తెలంగాణలో చలి పంజా..

**గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**సాధారణంకంటే కనిష్ట ఉషోగ్రతలు నమోదు**



హైదరాబాద్: తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉషో?గ్రతలు సాధారణం కంటే 3–4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష‘ ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.





# అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిం చారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది.14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని

క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.

రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# చిరంజీవి శత్రువునైనా క్షమిస్తారు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు. భోళా శంకర్ తర్వాత కొంత విరామం తీసుకున్న ఆయన, ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. అందులో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మనశంకర వరప్రసాద్ గారు' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అవ్వనున్నట్టు సమాచారం. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబో మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్ లో నటించబోతున్నారట. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్లా' పాటకు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమా వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. గతంలో చిరంజీవితో మరో సినిమా చేయాల్సి ఉందని, అయితే డేట్స్ సమస్యల వల్ల ఆ సినిమా జరగలేదని చెప్పారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. 'అనవసరంగా డిలే అవుతుండడంతో, చిరంజీవి గారికి చెప్పకుండా నేనే వెళ్లిపోయా. సడన్‌గా ప్రాజెక్ట్ నుండి జంప్ అయ్యాను'అని అనిల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దీనిపై యాంకర్ ప్రేమ 'మిమ్మల్ని క్షమించి మళ్లీ మీతో సినిమా చేస్తున్నారా?' అని అడగగా, అనిల్ స్పందిస్తూ 'అదే చిరంజీవి గారి గొప్పతనం. అతడు సినిమాను చాలా ప్రేమిస్తాడు. టెక్నీషియన్స్ కూడా గౌరవిస్తాడు. మొదటిసారి కలిసిన రోజే ఈ కుర్రోడిలో ఏదో ఒక విషయం ఉంటుంది అన్న ఫీల్ వచ్చేసిందని చిరు చెప్పేవారు" అని వెల్లడించారు.

ఇక అనిల్ మాట్లాడుతూ.. 'నేను కూడా చిరంజీవి గారితో సినిమా చేయాలని సంక్రాంతి వస్తున్నాం సినిమా సక్సెస్ అయిన తర్వాత మెగాస్టార్ ను కలిసాను. మీతో సినిమా చేయాలి సార్.. కచ్చితంగా ఈసారి సినిమా చేస్తా. ఎలాంటి కోపం లేకుండా చాలా ఎక్సైట్ మెంట్ తో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. చిరంజీవి గారి దగ్గర ఎలాంటి కోపం ఉండదు. వేరే హీరో అయితే మనసులో పెట్టుకునేవారేమో.. కానీ చిరంజీవి గారు మాత్రం అలా కాదు. నాలుగు తరాలను చూసిన మెగాస్టార్ అయినా.. ఇప్పటికీ అందరినీ ప్రేమతో చూస్తారు. శత్రువుకు కూడా పాజిటివ్‌గా స్పందిస్తారు. ఆ ఓపికే ఆయన గ్రేట్‌నెస్." అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. చిరంజీవితో పని చేస్తున్న అనుభవం గురించి అనిల్ మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు స్క్రీన్ పై చూసిన ఆయనను నేను డైరెక్ట్ చేస్తున్నా అంటే అదృష్టం. చిరంజీవి ఒక సెన్సేషన్.




## 'మోగ్లీ' సినిమా దర్శకుడికి అండగా
# సాయి ధరం తేజ్



బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా.. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్. కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది'

అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.



## ఉస్తాద్' పాటలపై
# ఫ్యాన్స్ ఆసక్తి

పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్%ా% ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా ఉస్తాద్ ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది.

## నారి నారి నడుమ మురారి'
# సంక్రాంతి రిలీజ్ కి రెడీ

శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం %-% సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.